సంక్షేమాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

పెనుగొండ: రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెంలో ఆసరా-మనసారా సంబరాల్లో భాగంగా తొమ్మిదో రోజు బుధవారం పదివేల మందికి ఆత్మీయ విందునిచ్చి, డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కుతో పాటు చీరలు పంపిణీ చేశారు. సీఎం జగన్ పాలనలో ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందన్నారు. అయినా ప్రతిపక్షాలు దుష్ప్రచారాన్ని చేస్తున్నాయన్నారు. అలాగే పారదర్శకంగా సంక్షేమ లబ్ధిని పేదలకు అందిస్తున్న వలంటీర్లపై చంద్రబాబు, పచ్చ మీడియా విషం గక్కుతుందన్నారు. వలంటీర్లపై నిత్యం దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అవ్వాతాతకు, వితంతువులకు, వికలాంగులకు వలంటీర్లు అండగా ఉండి పింఛన్లను వారి ఇంటికే అందిస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలు నమ్మితే జన్మభూమి కమిటీలకు పేదలు బలికావలసి వస్తుందన్నారు. వారి అవినీతి ప్రజలందరికీ తెలుసున్నారు. పేదప్రజలకు అండగా ఉన్న సీఎం జగన్‌కు అండగా ఉండడానికి ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్‌లు నొక్కాలన్నారు. నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడూరి ఉమాబాల మాట్లాడుతూ సాధారణ బీసీ మహిళలకు సాహసోపేతంగా నరసాపురం పార్లమెంటు ఇన్‌చార్జిని కేటాయించి సీఎం జగన్ మహిళా పక్షపాతిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కర్రి గౌరి సుభాషిణి, పోడూరి గోవర్ధన, ఆచంట ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, పెనుగొండ మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు బొక్కా అరుణ, సర్పంచ్‌లు కోట సరోజినీ, దిరిశాల విజయలక్ష్మీ, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గణేషుల శేషవేణి గొట్టుముక్కల సోనీయా రాణి, గుబ్బల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.


ఆసరా-మనసారా కార్యక్రమంలో మహిళలతో ముచ్చటిస్తున్న శ్రీరంగనాథరాజు


ఆసరా-మనసారా సభకు హాజరైన మహిళలు

జగన్ కోసం ప్రాణాలిస్తా....



నాది 21వార్డు. నాకు ఒక కుమార్తె వివాహం జరిపించాను. నా భర్త కొద్ది రోజుల క్రితం మరణించారు. సీఎం జగన్ అధికారంలోకి రాగేనే నాకు పింఛన్ మంజూరు చేశారు. అలాగే వైఎస్సార్ చేయూత పథకంలో రూ.18,750 చొప్పున మూడు సార్లు ఇచ్చారు. ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు రుణం ఇచ్చారు. భర్త చనిపోయి ఒంటరిగా జీవిస్తున్న తనకు సీఎం జగన్ ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారు. సీఎం జగన్ కోసం నా ప్రాణాలిస్తా.

గుర్రం మరియమ్మ, బంటా కూలి

కుటుంబ అవసరాలకు ఉపయోగపడ్డాయి



రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ లబ్ధి కుటుంబ అవసరాలకు పేదల మహిళలకు ఉపయోగ పడుతున్నాయి. ఎన్ని కష్టాలు వచ్చిన ప్రభుత్వం నుంచి బ్యాంకులో నగదు జమ అవుతుందన్న భరోసా మహిళలకు ఉంది. వైఎస్సార్ చేయూతతో ప్రతి ఏటా రూ.18వేలు, రుణమాఫీ కింద ప్రతి ఏటా రూ.9600 జమ చేశారు.

– కోయ ఆదినాగ సత్యవతి, నెలమూరు

సీఎం జగన్ పాలనలో సామాజికాభివృద్ధి

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి వర్గాలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఆసరా సంబరాల్లో గుడాల గోపి పాల్గొని మాట్లాడారు. విద్య, వైద్యరంగాలకు పెద్ద పీట వేయడంతో పాటు మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించి వారిని మహారాణులుగా తీర్చిదిద్దారన్నారు. నవరత్నాల పథకాలను ప్రకటించి 33 పథకాల ద్వారా ప్రజలకు ఇంటింటికీ సంక్షేమం అందించారన్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని 124 సార్లు సీఎం జగన్ బటన్ నొక్కారని, అయితే ఆయన కోసం మనం ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి సీఎం జగన్‌ను మళ్లీ సీఎంగా ఎన్నుకోవాలని కోరారు. 17 నుంచి 24 వార్డులకు చెందిన డ్వాక్రా మహిళలకు ఆసరా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని 21వార్డుకి చెందిన పలువురు మహిళలు ఆసరా సంబరాల ప్రాంగణంలో నృత్యాలు చేసి అలరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ సాలా దేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వనుం సత్య కళ్యాణి, సచివాలయ జిల్లా కన్వీనర్ ఖండవల్లి వాసు, ఆలయాల చైర్మన్‌లు కోరాడ శ్రీనివాసరావు, కావలి శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, నంబూరు శ్రీగంగా పవన్, వార్డు ఇన్‌చార్జ్‌లు జోగాడ ఉమామహేశ్వరరావు, కొరగింజల శ్రీనివాసరావు, పిల్లా శ్రీనివాస్, గుండుబోయిన నాగేశ్వరరావు, ఆసుపత్రి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, పెచ్చెట్టి కృష్ణాజీ, మద్దా చంద్రకళ, కర్రా జయసరిత తదితరులు పాల్గొన్నారు.


పాలకొల్లు వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మహిళలకు భోజనాలు వడ్డిస్తున్నగుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

క్లుప్తంగా

నరసాపురం తహసీల్దార్‌గా ప్రసాద్


తహసీల్దార్ ప్రసాద్‌తో కార్యాలయ సిబ్బంది

నరసాపురం రూరల్: నరసాపురం తహసీల్దార్‌గా ఎస్ఎస్ఎస్ ప్రసాద్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో అల్లవరం, సామర్లకోట తదితర మండలాల్లో తహసీల్దార్‌గా పని చేసిన అనుభవం ఉంది. ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్రసాద్ అల్లవరం నుంచి నరసాపురం తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. తహసీల్దార్ ప్రసాద్‌ను డీటీలు బ్రహ్మాజీ, నాగదేవి, జ్యోతి, ఆర్ఐ యశోద తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కాళీపట్నం భూ విచారణలో భాగస్వామ్యం కల్పించాలి


మాధవ కృష్ణారావు

మొగల్తూరు: మొగల్తూరు, కాళీపట్నం భూసమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓకు అనుగుణంగా నిర్వహించే విచారణలో తమను భాగస్వామ్యం చేయాలని కాళీపట్నం ల్యాండ్ లెస్ పూర్ అగ్రికల్చర్ సొసైటీ అధ్యక్షుడు మేడిద మాధవకృష్ణారావు కోరారు. బుధవారం ఆయన కాళీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ భూములు పంపిణీకి సంబంధించి 2006లో విడుదల చేసిన 1585 జీఓను ఉపసంహరించుకుని జీఓ-7ని ఈ ఏడాది జనవరి 9న విడుదల చేసిందన్నారు. ఈ జీఓ ప్రకారంగా 1945 నాటికి ఈ భూముల్లో సాగు చేస్తున్న వారికి మాత్రమే భూ పంపిణీ చేయాల్సి ఉందన్నారు. అయితే ఈభూములపై తాము ల్యాండ్ లెస్ పూర్ సొసైటీ ద్వారా 1939 నుంచి పోరాడుతున్నందున ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన జీఓ తమకు సమ్మతమేనని అయితే భూమి సాగుచేసిన రైతులకు సంబంధించిన రికార్డులు విచారణ చేయాల్సి ఉందన్నారు. ఈ విచారణ నిర్వహించే సమయంలో అధికారులు తమ సమక్షంలోనే విచారణ చేయాలని కోరారు.

మళ్లీ సీఎంగా జగన్‌ను ఎన్నుకోవాలి


కర్రి గౌరీ సుభాషిణి

పెనుమంట్ర: మహిళలంతా మరోసారి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఆచంట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా చెరుకువాడ శ్రీరంగనాథరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించడం ద్వారా మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవడానికి అక్కచెల్లెమ్మలంతా సిద్ధంగా ఉండాలని పెనుమంట్ర జడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. ఆచంట తూర్పుపాలెంలో 10 రోజుల పాటు జరుగుతున్న మనసారా ఆసరా సంబరాల సభవేదిక నిర్వహణ బాధ్యతను చూస్తున్న ఆమె బుధవారం మార్టేరులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం, కోవిడ్ సమస్యలు ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నదైతే, ఆయన అడుగుజాడల్లో నడిచి ఆచంట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి సంక్షేమ పథకాల అమలులో ప్రథమస్థానంలో నిలిపిన ఘనత చెరుకువాడ శ్రీరంగనాథరాజుకే దక్కుతుందని ఆమె అన్నారు.

11వ వార్డు ఇన్‌చార్జిగా కోట రత్నారాజు


కోట రత్నారాజు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణం 11వ వార్డు వైఎస్ఆర్సీపీ ఇన్చార్జిగా కోట రత్నరాజును వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) నియమించారు. ఇప్పటి వరకూ ఇన్‌చార్జ్‌గా పనిచేసిన మద్దా చంద్రకళను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమించడంతో ఆ స్థానంలో కోట రత్నరాజుకు అవకాశం కల్పించారు. ఉభయ గోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనల మేరకు ఈ నియామకం చేసినట్లు గోపి విలేకరులకు తెలిపారు.

డీఎస్సీ నోటిఫికేషన్ మంచి నిర్ణయం


తిర్రే బాబూరావు

నరసాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం తాజాగా 6,100 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం మంచి నిర్ణయమని షెడ్యూల్‌కులాల సంక్షేమసంఘం నరసాపురం అధ్యక్షుడు, రిటైర్డ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ తిర్రే బాబూరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో చొరవ చూపిస్తూ వచ్చారని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించారని చెప్పారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

నరసాపురం: ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అన్నారు. పట్టణంలోని వలవలవారివీధి సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు రోగాల బారినపడి అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని చెప్పారు. ఈ శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని వివరించారు. మరోపక్క ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా బలోపేతం చేశారని పేర్కొన్నారు. 14,15 వార్డులకు సంబంధించిన ప్రజలకు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, డాక్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ

దైవసేవకులు నీతి మార్గంలో నడవాలి

పాలకొల్లు అర్బన్: క్రీస్తు మార్గంలో ఆధ్యాత్మిక జీవనం సాగించే దైవ సేవకులు నీతివంతమైన మార్గంలో నడవాలని పాలకొల్లు పట్టణ, మండల పాస్టర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ససమండ ఎబినేజరు, రాపాక రత్నరాజులు కోరారు. పాలకొల్లు రూరల్ పంచాయతీ డాంపేటలోని బైబిల్ మిషన్ ఆవరణలో పట్టణ, మండల రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన తొలి సర్వసభ్య సమావేశం సంఘ గౌరవాధ్యక్షుడు ఐ సెయింట్‌పాల్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నూతన అధ్యక్షుడు గోబేరు ఏసు కృపా శ్యామ్‌సన్, ఉపాధ్యక్షులు కె.రాజు, జె.రాజారత్నం, కార్యదర్శి బి.ఇశ్రాయేలు, కోశాధికారి ఎస్.కిషోర్ తదితర కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు పుచ్చకాయల ఏసుదాసు, గొల్ల రాజబాబు, మట్టా జాన్ మోషే తదితరులు పాల్గొన్నారు.


పాలకొల్లు పట్టణ, మండల పాస్టర్స్ అసోసియేసన్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న దృశ్యం

మెరుగైన పారిశుద్ధ్యం కోసం చర్యలు

పోడూరు: అన్ని గ్రామాల్లోనూ పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈఓపీఆర్‌డీ ఎం.బలరామరాజు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. జిన్నూరు నరసింహారావుపేటలో డ్రెయినేజీల్లో పూడిక తొలగింపు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్‌డీ బలరామరాజు మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలు సహకరించాలన్నారు. చెత్త, వ్యర్థాలను రోడ్లపైనా, ఖాళీప్రదేశాల్లోనూ పారవేయవద్దని ప్రజలకు సూచించారు. గ్రామంలో దశలవారీగా అన్ని ప్రాంతాల్లోనూ డ్రెయినేజీల్లో పూడిక తొలగింపు పనులు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వి.రాంబాబు ఈఓపీఆర్‌డీకి వివరించారు. సర్పంచ్ జమ్ము బేబీమహాలక్ష్మి, వార్డుమెంబర్లు పూడిక తొలగింపు పనులు పరిశీలించారు.


జిన్నూరులో డ్రెయినేజీలో పూడిక తొలగింపు పనులు పరిశీలిస్తున్న అధికారులు

పౌష్టికాహారం అందజేత

పాలకొల్లు అర్బన్: హెచ్ఐవీ పీడిత చిన్నారులు పౌష్టికాహారం తీసుకుంటే వారి ఆరోగ్యం మెరుగుపడుతుందని చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.కేఎస్‌పీఎస్ వర్మ అన్నారు. పాలకొల్లు కొత్తపేట ఆరోగ్య కేంద్రంలో బుధవారం మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాత గాది ఆంజనేయులు సహకారంతో 30 మంది చిన్నారులకు పౌష్టికాహారం అందజేశారు. సంస్థ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ వరకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ కన్వీనర్ ముత్యాల రామారావు, కోశాధికారి మద్దాల వాసు, సభ్యులు విన్నకోట వెంకటరమణ, ఉన్నమట్ల కబర్ధి, బొక్కా గంగాధరరావు, యర్రంశెట్టి వెంకటరత్నం, తమ్మినీడి మురళీకృష్ణ, ముత్యాల శ్రీవాత్సవ, సంరక్షకురాలు రాజ్యం పాల్గొన్నారు.


కొత్తపేట ఆరోగ్యకేంద్రంలో బాధిత పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తున్న మానవత సభ్యులు

తొమ్మిది లీటర్ల మద్యం బాటిళ్ల స్వాధీనం

యలమంచిలి: మండలంలోని చించినాడ వద్ద వశిష్ఠ గోదావరి వంతెనపై బుధవారం వాహనాల తనిఖీ చేస్తుండగా ఓ కారులో తొమ్మిది లీటర్ల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కాకి శివ నారాయణ విలేకరులకు చెప్పారు. 2 లీటర్ల మద్యం బాటిళ్లు నాలుగు, ఒక లీటరు బాటిల్ ఒకటి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. హైదరాబాద్ నుంచి ఈ బాటిల్స్ తీసుకువచ్చినట్లు గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించార

దిగమర్రు పంట కాలువ పరిశీలన

పాలకొల్లు అర్బన్: దిగమర్రు పంటకాలువలోకి మునిసిపల్ డ్రెయిన్ నీరు చేరకుండా తక్షణం పైపులు పెట్టి మూసివేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మునిసిపల్ అధికారులకు సూచనలు చేశారు. పాలకొల్లు మండలంలోని దిగమర్రు, కొత్తపేట, పెదమామిడిపల్లి, కాజ, వరిధనం గ్రామాలకు చెందిన రైతులు దిగమర్రు పంటకాలువలో ఆక్రమణలు పేరుకుపోవడంతో సాగునీరు, మంచినీటి చెరువులకు తాగునీరు అందడం లేదని గుడాల గోపి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో బుధవారం ఆయన పంట కాలువను పరిశీలించారు. మునిసిపల్ డ్రెయిన్‌లో నీరు రెండు చోట్ల నేరుగా పంటకాలువలోకి చేరుతున్న ప్రాంతాలను ఆయన స్వయంగా పరిశీలించారు. తక్షణం వీటిని మూసివేయాలన్నారు. అలాగే దిగమర్రు పంటకాలువలోకి సమీప గృహాలకు చెందిన మురుగు నీటి పైపులు పరిశీలించారు. వీరందరికీ నోటీసులు ఇచ్చి మురుగుపైపులు తొలగించాలని సూచనలు చేశారు. పంట కాలువలోకి వాలిపోయిన చెట్లను తొలగించి మంచినీరు పారుదలకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఏఈకి సూచించారు. దాళ్వా పంటకు సాగునీరు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఇరిగేషన్ ఏఈ ఎస్ శ్రీనివాసరావు, పెదమామిడిపల్లి ఉపసర్పంచ్ యాండ్ర గోపి, మామిడిశెట్టి సత్యనారాయణ ఉన్నారు.


దిగమర్రు పంటకాలువను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు

బాల్య వివాహాలపై అవగాహన

మొగల్తూరు: బాల్య వివాహాలు చేయడం శిక్షార్హమని ఐసీడీఎస్ సీడీపీఓ బి.ఊర్మిళ అన్నారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. బేటీ బచావో-బేటీ బడావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లలకు రక్తహీనత, రుతుక్రమం, పరిశుభ్రత, పౌష్టికాహారం తదితర విషయాలపై పలు సూచనలు చేశారు.

సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా గుబ్బల


బాధ్యతలు స్వీకరించిన యలమంచిలి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, సభ్యులు

యలమంచిలి: యలమంచిలి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా గుబ్బల వాసు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంఘ కార్యదర్శి తమ్మినీడి బుజ్జి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులుగా చేకూరి వెంకటేశ్వరరావు, చుట్టుగుల్ల భాస్కరరావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా తనకు అవకాశం కల్పించిన వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజుల నమ్మకం నిలబెడతానని చెప్పారు. నూతన పాలవర్గానికి మాజీ చైర్మన్లు చివటపు నాగేశ్వరరావు, మోకా నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి) శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నారి శశాంత్ వైద్యానికి సీఎంఆర్ఎఫ్

ఏలూరు(మెట్రో): మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు గ్రామానికి చెందిన బద్దా వాసు కుమారుడు శశాంత్ వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయలు మంజూరు చేశారు. ఈ మేరకు చెక్కును ఏలూరులోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి చేతుల మీదుగా శశాంత్ తల్లి ఇందిరకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడు మెదడు వైద్య ఖర్చులకు రూ.లక్ష మంజూరు చేయించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చినగోపురం హుండీ ఆదాయం రూ. 1.55 లక్షలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి (చినగోపురం) ఆలయంలో స్వామివారి హుండీ లెక్కించగా రూ. 1,55,181లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పీటీ గోవిందరావు తెలిపారు. బుధవారం భీమవరం తనిఖీ అధికారి వి వెంకటేశ్వరరావు సమక్షంలో హుండీలను తెరిచారు. సంవత్సర కాలానికి ఈ ఆదాయం వచ్చినట్లు గోవిందరావు తెలిపారు.

సామూహిక ఎలుకల నివారణ చేపట్టాలి

పెనుమంట్ర: మండలంలో సామూహిక ఎలుకల నిర్మూలన చేపట్టేందుకు బ్రోమోడయోలిన్ మందును రైతులకు ఉచితంగా అందజేస్తున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారిణి ఏ జ్యోష్మల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రైతులందరితో ఎలుకల బొరియలు పూడ్చించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 9న అన్ని గ్రామాల్లోను ఎలుకల మందును కలిపిన నూకలు, నూనెతో కూడిన విషపు ఎరను సచివాలయ వద్ద ఉచితంగా అందజేస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం: స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం 1 గంట నుంచి 4 గంటలు వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఎలక్ట్రికల్ ఈఈ బి.సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని రాయిపేట, మున్సిపల్ ఆఫీస్‌రోడ్డు, చర్చిరోడ్డు, బస్టాండ్ ఏరియా, గవర్నమెంట్ ఆసుపత్రి ప్రాంతం, వైఎస్సార్‌కాలనీ, వీవర్స్‌కాలనీ, సరిపల్లి, చినమామిడిపల్లి, జవదాలపేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు డ్రైవర్లకు మెడికల్ క్యాంపు

నరసాపురం రూరల్: 35వ జాతీయ రహదారి వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం నరసాపురం మండలంలోని సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గమటలను నుంచి నిర్వహించే ఈ క్యాంపును పాలకొల్లు లయన్స్ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి వైద్య, ఇతర వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందజేస్తామన్నారు. ఈ క్యాంపుకు స్వర్ణాంధ్ర కళాశాల బస్సు డ్రైవర్లతో పాటు, ఆటో, కారు డ్రైవర్లు హాజరవుతారన్నారు.

నేడు చాంబర్స్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక చాంబర్స్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు కళాశాల ప్రాంగణంలో దివీస్ లాబోరేటరీస్‌లో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలను నిర్వహిస్తారన్నారు. ఇంటర్వ్యూలో హాజరయ్యే విద్యార్థులు 2021, 22, 23 సంవత్సరాల్లో ఏదైనా డిగ్రీ (కెమిస్ట్రీ), పీజీ (కెమిస్ట్రీ), బీ-ఫార్మసీ చేసిన అబ్బాయిలు అర్హులన్నారు. అభ్యర్థుల విద్యార్హత సర్టిఫికెట్‌లతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలు కోసం 97013 94660కు ఫోన్ చేయాలని సూచించారు.